*అన్ని అవయవాలూ వుండటంకంటే. యేదో వొకటి లోపిస్తే సులభంగా బతకొచ్చు గదా అనే పరిస్థితిలో మనిషి వుండటం ఎంత దారుణం!*

ఊరంత ఊడలు దిగి —

రెట్టలు కార్చే మర్రిచెట్టు నీడలో—

చెట్టుచుట్టూ కట్టిన ఎత్తైన దిమ్మమీద 'సత్తివాతి' కూర్చుంది. అది చిన్న అడివంత గుబురు మర్రిచెట్టు. కిందపడుకుంటే ఆకాశమంతా యిదే మింగేసింది' అని భయపెడ్తాంది.

కొమ్మలుసాగి చిలవలై. పలవలై ఊడలుదిగి చుట్టూ స్తంభాలు కట్టేసింది. కొమ్మ కొమ్మకీ గబ్బిలాలు వేలాడుతూ 'కీచు'తూ రెటలు వేస్తుంటాయి-వాన తుంపరా. లక్ష్యపెట్టకుండా ఆ చీలికల నీడలోనే ఎందరో కుష్ఠువులు, భిక్షగాళ్ళు బతుకులు తెల్లార్చుకుంటారు. వాళ్ళలో సత్యవతి ఒకర్తె.

ఆమె బాసింపట్టు వేసుక్కూర్చుంది. "మడత పెట్టుకోడానికి కాళ్ళున్నాయా?' అనిపిస్తుంది "ఇంటూ" మార్కు ఈనె పుల్లల్ని చూస్తే. ఎపుడో "సచ్చువాతం" వచ్చిందట. కాళ్ళు పడిపోయి క్రమేపీ క్షీణించిపోయాయి. పద్మాసీనురాలైన సరస్వతిలా - సత్యవతి టైరు ముక్కల ఆసనం మీద కూర్చుంది. ఆ రబ్బరు సీటింగు శరీరంలో ఒక భాగంలా కలిసిపోయింది. చేతులక్కూడా టైరుముక్కలు గ్లవ్సులా అమర్చుకుంది. అరిచేతుల మీద వేగంగా దేకుతూ. పాకుతూ నడిచేవాళ్ళని కూడా సునాయాసంగా ఓడిస్తుంది. తన పిల్లల్ని ఎదురుగా వుంచుకుని — సత్యవతి "పళ్ళు" అమ్ముతున్నట్టు కూర్చుంది ఆమె పిల్లలే అమ్మకానికి "పళ్ళు".

పెద్ద కొడుకు దానయ్యకు పదేళ్ళు. ఓ ముసలి గుడ్డోడు రోజూ పొద్దుటే తీసుకెళ్ళి రాత్రికి తిరిగి అప్పజెబుతాడు. కుర్రాడికి అడపా. తడపా టీ నీళ్ళు పోయించి కట్ట బీడీలిచ్చి తల్లికి మూడ్రూపాయలు ముట్టచెబుతాడు- రోజూ. కుర్రాడు చెయ్యాల్సిందల్లా కర్ర కొస పుచ్చుకోడమే. ఖాళీ దొరికినప్పుడల్లా బీడీ తగలెయ్యడమే. మిగతా పని గుడ్డోడు చూసుకుంటాడు. అడుక్కునే విధానాలు- నాణేల విలువలు, అప్పులు.వడ్డీలు, దాపరికాలు వాడికి క్షుణ్ణంగా తెలుసు.

రెండో పిల్లడు రత్తయ్య. ముగ్గురికి గోచీ పెట్టుకుని నల్ల ఇంగిలాయిలా వుంటాడు. వాడ్ని ఓ జాలరి కుదుర్చుకున్నాడు. వల విసిరి చురుగ్గా లాగుతాడసవాడంటే గురి. సాదరు పెట్టుకుని చేపల్లో పదోవంతు వాటా యిస్తాడు. కూరకి సరిపోతాయి. లేకపోతే సత్యవతి బేరం పెడ్తాంది పంచన కుష్టోళ్ళకి.


మూడోది గౌరి. ఐదేళ్ళపిల్ల. తోపుడు టీ బండిలో కప్పులు, ప్లేట్లు కడిగేపనికి అమరింది. దాని కనుముక్కుతీరు బాగుంటుంది. ఒకోసారి రెప్పార్పకుండా చూసుకుంటూ సత్యవతి 'పెరిగి వోణీ వొయిసొత్తే ఎవుడో ఎగరేసుకుపోగల అందం. సందం' మురిసిపోతుంది.

ఆఖరుది వరాలు.... మూడేళ్ళ వరాలుకి రెగ్యులర్ ఖాతావుంది 'మహేశమ్మ'దగ్గర.

ఆ పిల్ల మహేశమ్మని 'ఇంకోఅమ్మా' అని పిలుస్తుంది. ఏడాది పిల్లప్పటినుంచీ మహేశమ్మ వరాల్ని అద్దెకి తీసుకుంటూంది.రోజుకు రూపాయి. ఏడాది పిల్లని భుజానేసుకుని బస్టాండ్‌లోనూ. రైల్వే ప్లాట్‌ఫాంమీద "తల్లే! నా పిల్లకి పాలు లేవు. ఆకలితో సచ్చిపోతుంది. దరమం సెయ్యండి" అని దీనాతి దీనంగా అడుక్కునేది. చిల్లర జలజలా రాలేది. ఆ సంపాదనలో పిల్ల ముండకి పాలుకొని పట్టించేది. పొట్ట బీరకాయలావుండి... పాలు తక్కువైన పిల్లలా అనిపించేదికాదు. అలాపిల్ల పేగున పుట్టిన దానిలా చేరువై పోయింది.

మహేశమ్మకి పిల్లలు లేరు. "గొడ్రాలు ముండా ఛీ! నా కళ్ళ ముందుకి రాకు"అని విసిరికొట్టేవాడు మొగుడు. "ఏడిశావ్! సవటా! నీదే లోపం. నీకు మొగతనం లేదొరే" తిరిగి తిట్టేది. "ఎవురిది లోపమో తేల్చుకుందారి ఈ కాణ్నించి నీకూ. నాకూ సెల్లు. పోయెహ" అని తన్ని తగలేశాడు.

"ఆడికిపుడు యిద్దరు పిల్లలట్టారు. అదెంత అదృష్టవంతురాలో. ఆడు సెప్పింది నిజమే. నేను గొడ్రాలినే. ఎంతగా కావాలని యేడ్చినా పిల్లలట్టలేదు నాకు" అని వాపోతుంది మహేశమ్మ. వరాలు దాని పెంపుడు కూతురై పోయింది. సత్యవతిని ఒకోసారి అనుమానం పీడిస్తుంది "ఈ గెద్ద నా పిల్లని తన్నుకుపోదు గందా" అని. "ఆ. ఏడ్చింది. దాని మొకం" అని సరిపెట్టుకునేది. వరాలు దర్జా బతుకు చూసి "దాన్ని అద్దె



కిత్తే మశేనమ్మకి కాకుండా ఎవురికీ యివ్వకూడదు" అని గట్టిగా నిశ్చయించుకుంది

జోలె సవరించుకుంటూ, కర్రపోటేసుకుంటూ గుడ్డోడు వచ్చాడు.... దానయ్య మొహం విప్పారింది. "అమ్మా ఎల్లొత్తానే. తాతా-నడరా" అన్నాడు గెంతి వాడి పళ్ళు దౌడలు పీకేస్తున్నాయి- ఏదీ శ్వాస కోసం తహతహలాడుతూ.

సత్యవతి సమయానికి అరిచింది. "ఆగు ముసిలోడా. టీ సుక్కకి డబ్బులడెయ్యి" "ఓసి నీకక్కరితి బుద్ధిపోనిచ్చుకోవు" అని జోలె తడిమి ఓ పావలా విసిరాడు కేక వచ్చిన వైపుకి. సత్యవతి ఒడుపుగా పావలా అందుకుని కళ్ళకద్దుకుంది. దానయ్య, గుడ్డోడు వెళ్ళిపోయారు.

"ఛీ ముండకానా, కడుపులో ఆకలి మంట కన్నా పెద్ద మంటా? పన్లోకెల్లెన!" అని తరిమేసింది.

ఇక మిగిలింది వరాలు. వరాలికి "యింకో అమ్మ" ఎప్పుడొస్తుందా, వెళ్ళిపోవాలా అని వుంది. సత్యవతి కళ్ళు కూడా రోడ్డు వైపే వున్నాయి.... మశేనమ్మవస్తే "టిపినీ" డబ్బులు గుంజాలని

ఎదురుచూసిన మశేనమ్మ వచ్చింది-

సూర్యుడు ఉదయించిన దిక్కు నుంచి-




క్రమేపీ సూర్యుడు ఎర్రగా యెగబాకి "బిజినెస్ అవర్స్" ప్రారంభించేడు. బిక్షగాళ్ళలో సందడి పెరిగింది. సర్దుకుని ఊళ్ళోకి తరలిపెళ్ళే ప్రయత్నంలో వున్నారు.

ఇంతలో గేలాంగాడు వచ్చి రత్తయ్యను తగిలించుకుని పోయాడు. "జాగ్రారే లోతుకంటా సీళ్ళలో దిగమాకు" అని అరిచింది సత్యవతి "నాకు తెల్సునేమే" అంటూ గోచీ బిగించుకుని పరుగెత్తాడు రత్తయ్య.

సత్యవతి "ఏంటే గౌరీ. ఎండెక్కిపోయింది. టీ కొట్టుకాడి కెల్లవేంటే" అని కళ్ళెర్ర జేసింది గౌరిని చూసి. అది ఒరిసిపోయిన చేతులు చూసుకుంటూ ఊ..ంటూ "మంట పెడతన్నాయే" అంది బిక్కమొహం పెట్టి.

సూర్యుడి ప్రతినిధిలా!

ఎర్రతొక్క, ఎముకలు బెటపడ్డ వక్షం, రేగి ఎండి అట్టగట్టిన జుట్టు, పిల్లల యావతో నిండిన కళ్ళు సాగి మడతలుపడ్డ దవడలు, కటకటాల పలువరుస- మిక్స్ చేస్తే "మశేనమ్మ" అవుతుంది.

వరాలు కళ్ళు నులి చేపల్లా మెరిశాయి.

"ఇంకో అమ్మా' కేరింతాలు కొట్టి చేతులు చాపింది. మశేనమ్మ "నా తల్లే. నా పేణమే. నేను సచ్చిపోయానమ్మా. నేనంటే నీకెంత యిదే సచ్చి నీ కడుపున పడతా" అని యెగరేసి ముద్దులు గుప్పించింది.

సత్యవతికి కళ్ళు కుట్టాయి. "రామ్మిచ్చి పెంచిన తల్లిని నేను పనికి రాకపోయాను. ఈ ఎండుముండ నచ్చిందీ పిల్ల గుంటకి. బన్‌రొట్టి, టీ సుక్కలు తిని దాని పెప్పుకింద తేలు అయింది" అనుకుంది.

మశేనమ్మ గాలిలో- సగంలో పిల్లను ఆపి- దింపి- "ఏంటే సత్తివాతీ, అలా ఇసారంగా వున్నావ్" అంది.

"ఇసారంగాక నా బతుకేంటి? కాల్లులేని బతుక్కి ఇసారంగాక ఏంటి?"

"బంగారంలాటి కాల్లుపోయాయి. యింత కన్నా ముట్టోల్లకి ఏం కావాలి. పిల్లలకి రెక్కలొచ్చి ఎల్లిపోయినా నీ బతుకు బతికేగలవు. అంత కర్మ నీకు లేదనుకో. పిల్లలంతా రెండుసేతులా సంపాదించి నీ సెంగులో పోత్తన్నారు."

"ఏంటీ. యిదీ ఒక సంపాదనేనా. నలుగుర్ని పెంచేకాడికి ఒక పంటి కిందకి రాదు."

మాటల్లో- అర్ధలుంగీవాడు 'హాండిల్

తారల ఫొటోలు
శ్రీదేవి.. జయసుధ.. జయప్రద.. జయమాలిని, సుజాత.. మాధవి.. ప్రభ.. కవిత.. పయన్నార్, ఎన్టీఆర్.. శోభన్‌బాబు.. కృష్ణ.. కృష్ణంరాజు, మోహన్‌బాబు.. కమలహాసన్.. చిరంజీవి!
వీరిలో ఎవరి ఫొటో కావాలన్నా ఫొటోకి 3 రూ॥లు. ఎం.ఓ. చేయాలి....!
ఫొటోతోపాటు సినీతారల అడ్రసులున్న పుస్తకం కూడా పంపబడును!
ఎవరి ఫొటో కావాలో వ్రాయడం మరువకండి!
వై.కె.మూర్తి.
దాసరివారి వీధి * విజయవాడ-2.




మీకు బేబి, బాబు కావాలా




ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలతో నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహా లచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతాపత్రి ములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివా రణా నిపుణులు. ఉచిత వివరములకు:
శ్రీ నాగార్జున మూలిక కుటీరం,
రామాలయంవీధి తెనాలి-2. | 2 వ లైను, కేదారేశ్వర పేట విజయవాడ-3.

టీ' తెచ్చాడు- కుంపటిమీద కాన్ ఒక చేతిలో- నీళ్ళబకెట్‌లో ఖాళీకప్పులు వేసు కుని. సత్యవతి అడక్కుండానే మహే నమ్మ మూడు టీలు ఆర్డరిచ్చింది. కప్పులు తీసి పొగలు కక్కే టీ యిచ్చాడు. సత్య వతిని హుషారుచెయ్యాలని పొగలు వూది కప్పు అందించింది. 'టి పి సీ' దక్క నందుకు అసంతృప్తిగా వున్నా. కప్పు అందుకుంది. మహేనమ్మ సత్యవతిని లబ్జు చెయ్యడంలో ఉద్దేశ్యం వేరు. ఎప్ప ట్నుంచో అడుగుతూంది 'వరాలు తల్లిని నాకిచ్చెయ్యవే. నా కూతురనుకుని కల్లల్లో పెట్టి పెంచుకుంటాను. ముసిలిదాన్నయి పోతే నా బతుకెలాగ అని బెంగగా వుందే. వరాలు కాకపోతే యింకా నీకు ముగ్గురు పిల్లలున్నారు. దీన్నిచ్చెయ్యవే' అని. సత్యవతి 'ఆ వూపెత్తావంటే సెప్పు తీసు క్కొడతాను' అని తిట్టిపోసింది.... చెప్పు ల్లేని పుల్లకాళ్ళు చూసుకుంటూ.

మహేనమ్మ ఆఖరిసారిగా ఆ రోజు అటో, యిటో తేల్చెయ్యాలని ఆలోచించు కుని వచ్చింది. పని జరక్కపోతే పిల్లని ఎలా సొంతం చేసుకోవాలో ప్లాను వేసు కుంది. దాని ప్రకారం – ముందు కద లేసింది.

"సత్తివాతే. ఒక మాట అడగాలే నిన్ను"

సత్యవతికి టీ చుక్క పొలమారింది. "ఏంటి. ఆ యిసయమేనా వరాలు."

"అవునె, కనికరించవే. నీ కాళ్ళట్టు కుంటాను వరాల్ని నేను పెంచుకుం టాను. బతికినంత కాలం అద్దె కడతానె. నాకు పిల్లలు లేక గందా బాద; నీలాగ నలుగురు పిల్లలుంటేనా? అడుక్కోడా నికి నాలుగు చెంటర్లలో నిలబెట్టి. ఊరంతా దోసిదాన్ని. నాకా అదురుట్టంలేదు. నన్ను సూడు. వరాలుండబట్టి ఆ డబ్బులు దొరుకు తున్నాయి. మూడొంతులు వరాలికే దోసి పెడతన్నా. నీ అద్దె కడతన్నా. వరాలె లేకపోతే, ఒకత్తినే అడుక్కుంటే డబ్బులే రావు "నీకేంటి రోగమా. కూలిపనికెల్లి బతకలేవా" అని ఊస్తన్నారు మొకంమీద. ఒక ముండయితే "ఎవుడికన్నా ఎల్లు, ఇంకా యెక్కువొస్తాది" అంది. వరా ల్నిచ్చావా, నా పెర్మంతో సెప్పులు కుట్టిత్తా నీకు. సంపాదన నీ కాల్ల దగ్గర పోత్రా, ఆ మాటకొత్తే ఈ రోజువరకూ నీకు అద్దె కింద ఏడొందలు పైన యిచ్చానుగదే" అంది వగరుస్తూ.

సత్యవతి ఖాళీకప్పు కిందపెట్టి అంది "ఇంకోమాటు దాని వూసెత్తావంటే- నీకి కూడు కూడా లేకుండా సెయ్యగల్ను. వరాల్ని నీకాడమానిపించేత్తాను. జాగరత.

# పుల్ స్టాప్

నన్ను
విశాల మైదానంలో నిలబెట్టు
నా చుట్టూ
ఏకాంత కుడ్యంకట్టు
మధుపాత్ర పక్కనపెట్టు
మంచురాత్రి
ఆకాశ నీలంలోని నిండు చంద్రుడిని
వెండి వెన్నెల శాల్వాను కప్పమను
పచ్చిక మైదానంలో
మాలతీ తీగను పారిజాతంచెట్టు
పాకబెట్టు
నా ఎదలోకి
శకుంతలను విడిచిపెట్టు
అంతే....
నా మనసు ఎక్కడ ఆగితే అక్కడ
ఈ ప్రపంచానికి
పుల్ స్టాప్ ...

–సాంధ్యశ్రీ

అది పగలంతా నీకాడే వుంటంది, బెవు తీర్చుకోడానికా పొద్దుసాలదా. నేను దాన్ని కన్నాను, పెంచాను, నా కూతురు నాదగ్గరే వుండాలి."

మహేనమ్మకి కడుపు మండింది. "ఆ! మా లావు కన్నావులేవే, అసలు ఆల్లు నీ పిల్లలేనా అని. కాల్లులేనిదానివి సంసారం ఎలా సేశావు. పిల్లల్నెలా కన్నావే."

"ఎంతమాటన్నావె ముండకానా, నాకు కాల్లులేవుగానీ- కడుపులేదా. నా పిల్లలు— నా పిల్లలు కాదంటావా నీకు నోరెలా వచ్చిందే"

"అవునే. అసలు ని మొగుడు ఎలా ఏలుకుంటన్నాడే"

"అయ్యో, అయ్యో. ఏలుకోకుండానే పుట్టారా. కుంటిదాన్నని ఏలుకోడం మానేత్తాడా. పిల్లలుట్టడం మానెత్రా. నువ్వు గొడ్డుమోతుదానివి కాబట్టి పిల్లలు లేకుండా ఏడుత్తున్నావ్."

"అవున్లే వే. నేను గొడ్రాలిని. నాకు పిల్లలుట్టరు. ఆల్లు నీ పిల్లలు. నీ పిల్లలు గాబట్టే సల్లగా వున్నారు. ఎత్తుకొచ్చిన పిల్లలయితే కన్ను పొడిసో, కాలు యిరిసో సంపాదించేదానివి."

"తాగివొచ్చావేంటే. ఎంతంత మాట

అంటన్నావ్. నాతో గొడవెట్టుకోకు."

"వరాల్ని పంపకుండా సేసి నా ఆదారం పోగొడతావ్. అదేగా నీ ఆయుదం "

"తెలిసికూడా యెందుకు యెదవమాలిన పేలావన. ఒల్లు దగ్గరుంచుకుని మసులుకో."

"ఊ ! మా సెప్పొచ్చావ్‌లే యింద" అని అద్దెకింద అడ్వాన్సుగా రూపాయి చేతిలో కుక్కి టీ డబ్బులు వాడిమొహాన కొట్టి "వరాలు"ని చంక నెక్కించుకుని అంతకోపంలోనూ దాన్ని కసిగా ముద్దు పెట్టుకుని వెళ్ళిపోయింది మశేనమ్మ.

వరాలుకోడిపిల్లలా చంకన వొదిగింది. దానికి రోజూ ఈ గొడవ చూడ్డం అల వాటే

మశేనమ్మ ముందు ప్లాను ప్రకారం పిల్లను శాంతం చేసుకోవాలని నిశ్చయించుకుంది.

కొంచెం దూరం వెళ్ళాక "ఏమే వరాలూ" అంది కుదిపి.

"ఊ" అంది లక్కపిడతలా నోరు తెరిచి.

"నాతో వత్తావేం ఏ."

"ఎక్కలకి."

"ఓలక్కడికి 'కూ' బండెక్కి ఎల్లిపోదాం. అక్కడ నికూ బిసికెట్లు బిల్లలు జీల్లు బొమ్మలు గవున్లు అన్నీ కొనిపెడతా. ఎంచగ్గా బాగుంటాది "

"మాంచం కూర పెఁతావా."

"మాంసం. సేపలు, గుడ్లు ఎర్రగా కూరొండి వణ్ణం పెడతాను."

"అమ్మని కూలా రమ్మను."

"ఊ ఎమ్మను. నా నెత్తిమీద కెక్కడానికి. ఆ యమ్మని మర్చిపోవాల తల్లీ. నేనె నీ యమ్మని."

వరాలు చిన్న బుర్రకి అర్థమవక వెర్రిగా చూసింది. అర్థమయ్యేలా చెప్పాలని మిఠాయికొట్టు దగ్గర దించి అర్థరూపాయి బెల్లం కొమ్ములు పొట్లం కట్టించింది వరాలు ఒక్కొక్కటి చీకసాగింది. మశేనమ్మ విక్రమార్కుడిలా తిరిగి భుజాన వేసుకుంది కొమ్ములయ్యే వరకూ ఏం చెప్పినా వింటుంది.

కాలువకు తీసుకెళ్ళి రేవులో శాంపిల్ సబ్బుముక్కతో పిల్లను అరగతో మిస్నానం చేయించింది. మురికిబట్టను సర్ఫ్ నీళ్ళలో ముంచి తీసినట్లు ఫ్రెష్‌గా వుంది వరాలు. ఎండలో ఆరిన తర్వాత బజారుకి తీసుకెళ్ళింది. బేరాల్లేక ఖాళీగావున్న డబ్బా సెలూన్‌లో దింపి పావలా యిచ్చి — దాని తలకి కొబ్బరినూనె పట్టించి అందంగా తల దువ్వమంది. షాపువాడు అయోమయంగా చూసి ఆ పనికి పూనుకున్నాడు.

పేవ్‌మెంటు రెడీమేడ్ షాపులో- మంచి పూలగౌను బేరమాడి కొంది. ఆ గౌను


# జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



## జలుబును పోగొట్టుకోవచ్చు

ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.

## జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్టు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.

## కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్ల కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం



# కోల్డరిన్

జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASBC-64-232 TL

చక్కని ఇంగ్లీష్ మాట్లాడటం, వ్రాయటం ఎలా ?
"డి. బోస్ ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్స్"
అనే పుస్తకం చదివి చక్కని సరళమైన ఇంగ్లీషు మాట్లాడటం వ్రాయటం నేర్చుకొనండి. చక్కని సన్నివేశముల ద్వారా సంభాషణ, పదజాలం, ఇంగ్లీషులో మీరు చేసే తప్పులు సవరణ ఇడియమ్స్ & ఫ్రెజెస్, లోకోక్తులు, మరి ఎన్నో విషయాలు "డి బోస్ ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్స్"లో వ్రాయబడినవి. విద్యార్థులు, తల్లిదండ్రులు, గృహిణులు, ఉద్యోగస్తులు, అక్షర జ్ఞానమున్న ప్రతివారు చదువవలసిన పుస్తకం "డి బోస్ ఇంగ్లీష్ స్పీకింగ్ కోర్సు".
డి. బోస్ & బ్రదర్స్
పబ్లిషర్స్.
ఆర్య సమాజ్ మందిర్ ఎదుట.
కాచిగూడ. హైదరాబాద్-27.

సుమిత్, మీను, ప్రియ
ర్యాలి, జాన్సన్ వగైరా
మిక్సీలు
సేల్సు మరియు రిపేరు
చేయబడును



లక్ష్మీ ఎంటర్‌ప్రైజెస్
గవర్నమెంట్ హాస్పిటల్ ఎదుట
ఫోన్: 22955
స్టేషన్‌రోడ్ గుంటూరు
SHANKAR ADV.S.

తొడిగి చూస్తే వరాలు కళ్ళు చెదరగొట్టింది 'యింత అందమైన పిల్ల ఆ కుంటిముండ కూతురెలాగవుతుంది. గారంగా ఎక్కడో ఎత్తుకొచ్చింది. ఎత్తుకొచ్చిన పిల్లను. ఎత్తుకుపోతే తప్పేంటి. వరాలు నా కూతురు. నా కూతురే' అని గొణిగి ఆనంద పారవశ్యంలో కౌగలించుకుంది. దాని చేతిలో కొమ్ములయిపోయాయి. నిత్యం బోసిగావుండే వంటిమీద కొత్త గౌను ముళ్ళపొదలా గుచ్చుకుంది. గోక్కుంటూ "యింకో అమ్మా! ఆకిలే!" అంది.

రొంటిన మూట తడుముకుంటూ "ఏం కావల తల్లీ సెప్పు" అంది. అది యాపిల్ పళ్ళని చూపించింది. కూ పాప్పవలాకి బేర మాడి మచ్చలయాపిల్ పండు కొనిచ్చింది. అది ఊరుదా ఉవరకూ ఆరారగా కడుపులో ఏదో పడెయ్యాలి. కొండ మీద కొతిని తెమ్మన్నా తేవాలి. "రైలెక్కి బెజవాడ యెల్లిపోతే గండం గడిసినట్టే ఆ సల్లని తల్లి కనక దురగమ్మ కొండమీద ఏ లోటూ లేకుండా యిద్దరికీ గడిసిపోతాది" అనుకుంది.

పిల్లతో స్టేషన్ చేరుకుంది మశేనమ్మ రైల్వేస్టేషన్‌నిండా జనం కిటకిటలాడిపోతున్నారు. "అమ్మో. ఎంత జనం. ఒక సుట్టు తిరిగి అడుక్కుంటే బోలెడు డబ్బు లొత్తాయి"

"కొత్త బట్టల్లో దీన్ని సూసి డబ్బులెవరిత్తారు. నా పిచ్చిగానీ" అల్యూమినియం సిగ్గుబిళ్ళతో వరాలు దుమ్ము కొట్టుకుపోయిన చిన్నారి శరీరంతో- కడుపు నిండినా- పొట్ట కొట్టుకుని ఆకలినటిస్తూ- దీనంగా అడుక్కునే దృశ్యం మశేనమ్మని మైమరిపిస్తుంది. "నిండా మూడేళ్ళు లేవు. ఎంత టక్కులాడివే నువ్వు" అని పొంగిపోయేది.

బోల్డు డబ్బులొచ్చే అవకాశాన్ని వదిలేసి- జీవితంలో రైలెక్కి పారిపోయే రోజు ఒకటి వుందని వూహించని మశేనమ్మ- కళ్ళల్లో వత్తులు వేసుకుని రైలు కోసం ఎదురుచూసే వందలాది ప్రయాణీకుల్లో కలిసిపోయి నక్కి కూర్చుంది ప్లాట్‌ఫాంమీద.

ఖాళీ డాల్డాడబ్బా ఊపుకుంటూ వస్తున్న కుష్టు వీరయ్య ఆమెముందు ఆగి ఆశ్చర్యపోయాడు.

"మశేనమ్మా. ఉేసన్లో యింతమంది జనంవుంటే అడుక్కోకుండా.... పాసింజర్లా కూకున్నావేంటే" అన్నాడు. పక్కన కొత్తగౌన్లో వరాల్ని చూసి మరీ ఆశ్చర్యపోయాడు "సత్తివాతి కూతురుగదా యిది. ఏంటి ఏసం కట్టించావ్."

"చురేరా. మేమిద్దరం తణుకు తీర్థం కాడికెల్తన్నాం. గొప్ప తీర్థమంట గొప్ప దేవుడంట. గొప్ప డబ్బులంట" అంది తడబడుతూ ఇద్దర్నీ మార్చి మార్చి చూసి వీరయ్య "సర్లే. పిల్ల జాగరత" అని వెళ్ళిపోయాడు. 'అమ్మయ్య' అనుకుంది.

వరాలు ఏడుపు లంకించుకుంది. "అమ్మే అమ్మ దగ్గరికెల్దాం."

మశేనమ్మ గుండె జారిపోయింది.

వరాలు గుక్కతిప్పుకోకుండా ఏడ్చింది. "అమ్మే" ఎత్తుకుని బిస్కెట్లుకొనిచ్చింది. వరాలు తలవిసిరి బిస్కెట్లు గిరాటేసింది. ప్లాట్‌ఫాం రేకులు గడగడలాడేలా పెడబొబ్బలు పెట్టింది "అమ్మకావాలి. మశేనమ్మకి దిక్కు తోచలేదు

అంతవరకూ పేపర్ ముందు చేరి బాక్సు కట్టిన వార్తని పదేపదే చదివి విచిత్రంగా చెప్పుకుంటున్న గుంపు పేపర్లోంచి తలెత్తి మశేనమ్మవంక ఎగాదిగా చూసింది. ఆమె దిక్కులు చూస్తూ పిల్లని సముదాయించాలని శుష్కప్రయత్నం చేసింది. జనం ముందుకొచ్చారు.

"ఈ పేపరు గొడవ జరిగింది ఈ వూళ్ళోనే. పిల్లల్నెత్తుకుపోయే మంత్రగత్తె యిది కాదుకదా" అన్నాడు పేపరు చందాదారుడు.

ఈ వార్త స్టేషనంతా పాకింది. జనం క్రమంగా హీటెక్కారు. కొందరు జడుసుకున్నారు. తల్లులు పిల్లల్ని భయంగా కౌగలించుకున్నారు. జనం ఆమె చుట్టూ గుమిగూడారు. గందరగోళం. వరాలు ఏడుపు.

"మీ అమ్మ ఎక్కడుంది" పిల్లని ప్రశ్నించారు జనం.

"యిది నా కూతురే బాబూ" అంది మశేనమ్మ భయంగా.

"నోర్ముయ్. నీ వాలకం తెలీడంలేదూ. పాపం ఏ తల్లిదండ్రులు గుండెపగిలి ఏడుస్తున్నారో. యిది చూస్తే మంత్రగత్తె, ముష్టిదానిలా నటిస్తూ పిల్లల్ని ఎత్తుకుపోయి బలిచ్చేదానిలా వుంది. ఆ పిల్లని చెప్పనీ. మీ అమ్మేది?"

"ఓలక్కడుంది" అంది వరాలు.

"దీనికి యాస కూడా నేర్పింది. చూడమ్మా. ఈవిడెవరు?"

"ఇంకో అమ్మ."

"ఎంత వగలాడివె. పిల్లకి మత్తుమందు పెట్టి అమ్మ అనిపించుకున్నావ్."

"కాదు బాబుగారూ. అది నా కడుపున పుట్టిన బిడ్డే. సత్తిపెమాణికంగా."

మనవి- విన్నట్టే విని- డొక్కలో తన్నాడు పేపర్‌వాలా. అందరూ గ్రీన్ సిగ్నల్‌లా భావించి రంగంలోకి దూకారు. బోరలు విరుచుకుని దాన్ని కింద పడేసి

కుమ్మేశారు. దొమ్మీలో పిల్లకు దెబ్బలు తగలకుండా పక్కకు లాగారు. చరుపులు. దెబ్బలు. పోట్లు. పిడిగుద్దులు గుప్పించేశారు. మశేనమ్మకు వూపిరాడకుండా కుళ్ళబొడిచారు. ఒళ్ళంతా కనబడని గాయాలైపోయింది. దెబ్బతగలని చోటులేదు. నలగని ఎముక లేదు. చర్మమున్నంతలెక్కా పోటు....మంట....నొప్పి. మర్దించిన మాంసం ముద్దయిపోయింది. పరుగులెత్తే గొడ్లకింద నలిగిన పసిపిల్లాడిలా అయిపోయింది.

చటుక్కున రైలు పొగలు కక్కుకుంటూ వచ్చి ఆగింది. మశేనమ్మని చంపే వ్యవధి యివ్వకుండా. జనం మంత్రించినట్టు దాన్నివదిలి బిలబిలా రైలువైపు పరుగెత్తారు.

మశేనమ్మ అటూ, యిటూ వొత్తిగిల్లింది. ఒళ్ళంతా సూదిపోటు మంటలు. ప్లాట్‌ఫాం బోసిపోయినట్టుంది. జనం రైలు పెట్టెల్లో సర్దుకున్నారు. రైలు కూత పెట్టి పొగలుకక్కి కదిలే సమయానికి-

కుష్ఠు వీరయ్యని వెంటబెట్టుకుని చిన్న స్టీంఇంజన్‌లా నురగలు కక్కుకుంటూ వచ్చింది సత్యవతి దేకుతూ. గుండెలు బాదుకుని "నా బిడ్డని యెత్తుకుపోతన్నావే ముండా. నిన్ను గంగానమ్మ మింగెయ్య. ఎంత తెగించావే" అరిచింది.

ఒంట్లో సత్తువంతా కూడగట్టుకుని పిచ్చిబలంతో లేచి మశేనమ్మ గద్దలా వరాల్ని తన్నుకుపోయి— కదిలే రైలు ఆఖరి కంపార్టుమెంటు దగ్గరకి పరుగెత్తింది. సత్యవతి శోకాలుపెట్టూ, దేకుతూ వెంటాడింది. డాల్డా డబ్బా విసిరేసి కుష్ఠు వీరయ్య వెంటబడ్డాడు ప్లాట్‌ఫాం మీద. రైల్లోపలా — మళ్ళీ అలజడి

కంపార్టుమెంటు కడ్డీ దొరికీ దొరకనట్లు దొరికి మశేనమ్మ పిల్లతో ఎక్కేసింది. ప్రాణాలన్నీ కడ్డీ పట్టుకున్న గుప్పిట్లో కేంద్రీకరించింది. వెనక లాగారో. రైల్లోంచి తోశారోగానీ మశేనమ్మ పిల్లని ప్లాట్‌ఫాంమీదకివిసిరేసి ప్లాట్‌ఫాంకీ. రైలుకీమధ్య గాడిలోకి జారిపోయింది. అంతా కళ్ళు మూసుకున్నారు ఘోరం చూడలేక. సత్యవతి వరాల్ని గుండెల కదుముకుంది.

రైలు నిర్దాక్షిణ్యంగా వెళ్ళిపోయింది మశేనమ్మ కుడికాలు మణికట్టు వరకూ తెగ్గొట్టి. పట్టాలమీద రక్తం. అవతల కుడి పాదం. స్పృహతప్పేముందు అనుకుంది : "వరాలు లేకపోయినా పర్వాలేదు బతగ్గలను. కాలుపోయిందిగా," అని అంగవైకల్యం పొందిన మానవ సమాజంలో సరిక్రొత్త ఏలతాంశిని.

త్వరలో వస్తున్న ప్రచురణలు
అలనాటి చరిత్రలు
ఈనాటి మేటి నవలలు
శ్రీ ప్రసాద్ రచనలు

| | |
|---|---|
| సామ్రాట్ శ్రీ రంగరాయ | 10-00 |
| షాజహాన్ | 13-00 |
| విజయనగర పతనం-1 | 13-00 |
| విజయనగర పతనం-2 | 12-00 |
| లకుమాదేవి [రచన ఉల్లాదేవి] (ఆంధ్రభూమి సీరియల్) | 15-00 |

నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్ విజయవాడ-2

ఉగాది కార్డులు
బాపు రమణీయ రూపకల్పన



వినియోగదారులకు సెట్‌లు

| | | |
|---|---|---|
| బాపు సెట్ (5 కార్డులు) | రు. | 9-00 |
| బాపు డబుల్ సెట్ (10 కార్డులు) | రు. | 16-00 |
| ఎస్సార్టెడ్ సెట్ (6 కార్డులు) | రు | 8-00 |
| ఉగాది సెట్ (11 కార్డులు) | రు. | 15-00 |

డీలర్లకు సెట్‌ల సౌకర్యం

| | | |
|---|---|---|
| బాపు సెట్ 60 కార్డులు | రు. | 65-00 |
| ఎస్సార్టెడ్ సెట్ 72 కార్డులు | రు. | 65-00 |
| ఉగాది సెట్ 132 కార్డులు | రు. | 120-00 |

మనియార్డర్‌గాని, పోస్టల్ ఆర్డర్‌లుగాని మాత్రమే పంపాలి. ఇతరమేమీ అంగీకరించబడవు. వి.పి.పి. లేదు.

**Cards Crafts Classics**
12-E Byramjung Bhahadur Lane
PostBox No. 2421 Madras-600002

SA-SUC/82-1